# ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ (ఏ.పి.యస్.ఆర్.టి.సి.)

## జోనల్ సిబ్బంది శిక్షణాకళాశాల

ప్రిన్సిపాల్ వారి కార్యాలయము

నెం.పి1/122(01)2026 –ZSTC /VJA

విజయవాడ, తేదీ . 17.02.2026 .

## టెండరు నోటీసు

ఇందు మూలంగా తెలియచేయనది ఏమనగా ఏ.పి.పి.టి.డి. జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజీ, విజయవాడ నందు స్వీపింగ్, క్లీనింగ్, శానిటరీ, గార్డెనింగ్, మెయింటనెన్స్ మరియు డ్రైనేజీ క్లీనింగ్ చేయుట కొరకు టెండర్లలో పాల్గొనటానికి ఆసక్తి గల మ్యాన్ పవర్ ఏజెన్సీ ల నుండి నిర్ణీత ఫారంలో సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి.

| క్రమ సంఖ్య | పని స్వభావము | నియమించబడిన పనివార్ల సంఖ్య | ధరావత్తు సొమ్ము (రూ.) | కాంట్రాక్ట్ కనీస విలువ (PF , ESI మరియు Profit Margin 7% తో కలిపి ) |
|---|---|---|---|---|
| 1 | కాలేజీ భవనము మరియు హాస్టల్ భవనము నందు స్వీపింగ్, క్లీనింగ్, శానిటరీ, గార్డెనింగ్, మెయింటనెన్స్ మరియు డ్రైనేజ్ క్లీనింగ్ చేయుట. | అన్ స్కిల్డ్ - 05<br>సఫాయి కర్మచారి – 01 | 60 ,000/- | 97,237/- |

కాలపరిమితి :- 2 సంవత్సరములు, సంతృప్తికరంగా వున్నచో మరియొక 1 సంవత్సరము పొడిగించబడును.

01. ధరావత్తు సొమ్ము : రూ. 60 ,000/-

02. పి.ఎఫ్., ఇ.స .ఐ.మరియు లేబర్ లైసెన్సు కలిగియున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును సమానమైన విలువతో ఒకరికన్నా ఎక్కువమంది కొటేషన్ వేసిన యెడల కమిటీ నిర్ణయించిన విధములో లాటరీ పద్ధతిన టెండర్లు ఇవ్వబడును.

03. నిర్ణయించబడిన కాంట్రాక్ట్ విలువ కంటే తక్కువ వేసినచో టెండరు తిరస్కరించబడును

04. కాంట్రాక్ట్ పొందిన టెండరు దారుడు జి.ఎస్.టి. కోడ్ కలిగిఉండవలెను. ప్రతి నెలా కాంట్రాక్టు విలువ మొత్తము పై జి.ఎస్.టి. కట్టవలెను. ఆ విధముగా కట్టిన జి.ఎస్.టి. విలువను తిరిగి పొంద గోరిన యెడల సదరు జి.ఎస్.టి. రశీదు నకలు నెలవారీ క్లెయిమ్ తో జతపరచవలెను మరియు కాంట్రాక్టు విలువ పై టి.డి.ఎస్. 2% మరియు సి.జి.ఎస్.టి.-1%, ఎస్.జి.ఎస్.టి.1% మినహాయించబడును.

05. టెండరు ఫారము ఎవరి కొరకు తీసుకున్నారో వారి పేరు మీద వేయవలెను.

06. ఏ క్షణమునందైన ఏ కారణము తెలుపకయే టెండరు రద్దు చేయుటకు లేదా తిరస్కరించుటకు టెండరు కమిటీకి అధికారము కలదు.

07. టెండరు పొందిన వారి యొక్క ఇ.యం.డి. రుసుము, సెక్యూరిటీ డిపాజిట్ గా మార్చబడును.

08. ఆసక్తి గల టెండరు దారులు కనీస వేతనముతో కూడియున్న, ఆశిస్తున్న, నెలవారి ప్రతిఫలాన్ని కోట్ చేస్తూ టెండర్ ఫారం దాఖలు చేయవలెను.

(త్రిప్పి చూడుము....)

09.ఇ.యం.డి. రుసుము రూ. 60,000/- లు క్రాస్ చేసిన డి.డి.ని పూర్తి చేసిన టెండరు పారముతో జతపర్చి, ఏ.పి.పి.టి.డి.., జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజీ, విద్యాధరపురం(విజయవాడ) వారి కార్యాలయములో ఏర్పాటు చేసిన టెండరు బాక్సులో ఈ క్రింది ప్రకటించిన నిర్ణీత సమయంలో వేయవలెను. డి.డి.ని, **DYCAO, APPTD, VIJAYAWADA ZONE II** వారి పేరు మీద తీయవలెను. టెండరు ఫారము ఖరీదు రూ. 1,770/- (రూ. 1500/- +18% జి.ఎస్.టి. రూ.270/- తో కలిపి).

10. నియమించవలసిన పనివార్ల సంఖ్య తగ్గవచ్చును లేదా పెరగవచ్చును.

11. పై టెండర్లకు సంబంధించిన టెండరు ఫారములు/దరఖాస్తులు ప్రిన్సిపాల్, ఏ.పి.పి.టి.డి., జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజీ, విద్యాధరపురం(విజయవాడ) వారి కార్యాలయములో ఉదయం గం.10.30 ని||ల నుండి సాయంత్రం గం. 17.00 ల మధ్య ది .18-02-2026 నుండి 26-02-2026 వరకు ఆఫీసు పని వేళలలో అమ్మబడును.

12. పూరించిన టెండరు ఫారములు ప్రిన్సిపాల్, ఏ.పి.పి.టి.డి., జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజీ, విద్యాధరపురం(విజయవాడ) వారి కార్యాలయములో ఏర్పరచిన టెండరు పెట్టెలో ది.27-02-2026 న మధ్యాహ్నం 14.00 గం.ల లోగా వేయవలెను, అదే రోజున మధ్యాహ్నం 15.00 గం. లకు టెండర్లు వేసిన వారి సమక్షములో గాని వారు ఆథరైజ్డ్ గా పంపిన ప్రతినిదుల సమక్షములో గాని టెండర్ల పెట్టె తెరువబడును.

13. కాంట్రాక్టు వర్కర్లకు నెలవారి జీతము బ్యాంకు ద్వారా మాత్రమే చెల్లించవలెను.

14. అసంపూర్తి టెండర్ ఫారములు అంగీకరించబడవు.

15. టెండర్ దారు అన్నీ విషయములలో ఒకే రకముగా కోడ్ చేసినచో లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేయబడును. నిర్ణయించిన పనులకు సంబంధించిన విధులు నిబంధనలు టెండరు ఫారంతో పాటు ఇవ్వబడును.

వి.నేతాజు

ప్రిన్సిపాల్

జోనల్ సిబ్బంది శిక్షణాకళాశాల

విజయవాడ. o/c

దీని నకలు ఈదిగువ కార్యాలయములకు నోటీసుబోర్డులో ప్రదర్శించ నిమిత్తము పంపడమైనది.

1 . పి.ఎన్.బి. ఎస్., విజయవాడ.

2. జోనల్ వర్క్ షాప్, జోనల్ స్టోర్స్, టి.ఆర్.యస్ ., విజయవాడ.

3. NTR జిల్లా లోని అన్ని డిపో లలో గల నోటీసుబోర్డులలో

4.డిప్యూటీ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, విజయవాడ వారి నోటీసుబోర్డు నందు ప్రదర్శించు నిమిత్తము పంపడమైనది.